**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






Telangana | సంపుటి: 1, సంచిక: 154 | volume: 1, Issue: 154 | గురువారం 01 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## సీనియర్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

- మోకాలి శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితిపై ఆరా...
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష...



**హైదరాబాద్ :** ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డిను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన నివాసంలో పరామర్శించారు. జానారెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిశస్త్ర చికిత్స అనంతరం ఆయన కోలుకుంటున్న తీరుపై వైద్యులు ఇచ్చిన సూచనలను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారని సమాచారం. జానారెడ్డి త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.నిసుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన జానారెడ్డి సేవలను సీఎం ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగిందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## సిరిసిల్ల అపారెల్ పార్క్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు



- నేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం...
- సంక్రాంతిలోపు వర్కర్ టు ఓనర్ లబ్ధిదారులు ప్రకటించాలి...

**సిరిసిల్ల:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సిరిసిల్లలోని నేత కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.నితమ ప్రభుత్వ హయాంలో అపారెల్ పార్క్‌కు రెండు పరిశ్రమలు తీసుకువచ్చామని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క కొత్త పరిశ్రమ కూడా రాలేదని కేటీఆర్ విమర్శించారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతోనే ఈ అపారెల్ పార్క్‌ను తాము ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.నిసంక్రాంతి లోపు వర్కర్ టు ఓనర్ పథకం లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే 10 వేల మందితో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. తమ ప్రభుత్వం ఉన్న సమయంలో నేత కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్ల వ్యయంతో అపారెల్ పార్క్‌ను అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు.నికాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అపారెల్ పార్క్ అభివృద్ధిపై ఎలాంటి శ్రద్ధ చూపలేదని, కార్మికుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేస్తోందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. నేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.






## ఢాకాలో బీఎన్‌పీ నేత తారీఖ్ రహ్మాన్‌తో కేంద్ర మంత్రి జయశంకర్ భేటీ



**ఢాకా:** కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ ఢాకా పర్యటనలో కీలక భేటీ నిర్వహించారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) తాత్కాలిక అధ్యక్షుడు తారీఖ్ రహ్మాన్ను జయశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తారీఖ్ రహ్మాన్ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని బేగమ్ ఖలేదా జియా కుమారుడు కావడం గమనార్హం.నిఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ రాసిన వ్యక్తిగత లేఖను కేంద్ర మంత్రి జయశంకర్ తారీఖ్ రహ్మాన్‌కు అందజేశారు. అలాగే, ఖలేదా జియా కుటుంబానికి భారత ప్రభుత్వం, భారత ప్రజల తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.నిఇండియా బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాలపై జయశంకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. బేగమ్ ఖలేదా జియా ప్రతిపాదించిన దృష్టి, విలువలు రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మార్గనిర్దేశం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇండియా బంగ్లాదేశ్ సంబంధాలు మరింత స్నేహపూర్వకంగా, సహకారాత్మకంగా కొనసాగుతాయన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి వ్యక్తం చేశారు.

## న్యూ ఇయర్ ఈవ్ సర్‌ప్రైజ్: ప్రళయ క్షిపణుల విజయవంతమైన సాల్వో ప్రయోగం




**న్యూఢిల్లీ,** న్యూ ఇయర్ ఈవ్ సందర్భంగా దేశ రక్షణ రంగంలో భారత్ కీలక విజయాన్ని సాధించింది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రళయ క్షిపణులను వరుసగా రెండు సార్లు విజయవంతంగా ప్రయోగించింది. అతి తక్కువ సమయంలో రెండు క్షిపణులను సాల్వో విధానంలో ప్రయోగించి, వాటి సామర్థ్యాన్ని నిరూపించింది.నిప్రళయ క్షిపణి ఘన ఇంధనంతో పనిచేసే అర్ధ బాలిస్టిక్ క్షిపణిగా గుర్తింపు పొందింది. అత్యాధునిక మార్గనిర్దేశం, నావిగేషన్ సాంకేతికతతో రూపొందించిన ఈ క్షిపణి అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం కలిగి ఉంది. వివిధ రకాల లక్ష్యాలపై దాడి చేయడానికి అనువుగా, పలు రకాల యుద్ధ మస్తకాలను మోసుకెళ్లగల సామర్థ్యం దీనికి ఉంది.నిఈ ప్రయోగం ద్వారా క్షిపణి విశ్వసనీయత, ఆపరేషనల్ సిద్ధత మరింత బలపడిందని రక్షణ వర్గాలు వెల్లడించాయి. దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతోనే ఇంత అధునాతన క్షిపణులను అభివృద్ధి చేయగలగడం భారత రక్షణ రంగానికి గొప్ప మైలురాయిగా అభివర్ణిస్తున్నారు.నిడీఆర్‌డీఓ సాధించిన ఈ విజయం భారత సాయుధ దళాల శక్తిని మరింత పెంచడంతో పాటు, దేశ రక్షణలో స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టంగా చూపిస్తోంది.

## న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించండి




**హైదరాబాద్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలంగాణ పోలీసులు హెచ్చరిక జారీ చేశారు. సంబరాల పేరుతో చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, రోడ్లపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, బైక్‌లపై స్టంట్లు చేయడం, రహదారులపై ప్రమాదకరంగా ప్రవర్తించడం వంటివి చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే వెంటనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.నిప్రజలు తమ ఇయర్ సెలబ్రేషన్లలో ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే పనులకు దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యులు, స్నేహితుల భద్రతను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని తెలంగాణ పోలీసులు సూచించారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని పోలీసులు స్పష్టం చేశారు.

## లింగల గణపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



**లింగల గణపురం :** జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై లింగల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్నారు.నివడిచర్ల సమీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపిన సమయంలో, నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న విజయవాడకు చెందిన సయ్యపురాజు విష్ణువర్ధన్ అలియాస్ బబ్లు (32) అక్కడికక్కడే మృతి చెందాడు.నిమిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో వారిని వెంటనే జనగామ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# బోరు బావికి మోటారు బిగించాలని వినతి




**జహీరాబాద్, డిసెంబర్ 31 (మన వార్త):** డబుల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న బోరు బావికి మోటారు (పంపు సెట్) బిగించి మంచినీటి సమస్యను తొలగించాలని జహీరాబాద్ పురపాలక సంఘం పరిది హోతి కె డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. కాలనీ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, కాలనీ వద్ద గతంలో వేసిన బోరు బావిలో పుష్కలంగా నీరు ఉందని, మోటారు బిగించి డబుల్ బెడ్ రూమ్ నివాసితులకు నీరు అందించి నీటి సమస్యను తీర్చాలని కాలనీ వాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో శివకుమార్, బసిరెడ్డి, నవీన్ కులకర్ణి, సురేష్, యాదయ్య, బక్కన్న తదితరులు ఉన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 20 వార్డులు గందరగోళం?

**-కలెక్టర్ గారికి వినతి...**

**-తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి...**

**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ లో మున్సిపల్ ఆఫీస్ దగ్గర కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి మాట్లాడుతూ



మున్సిపాలిటీలో 20 వార్డులను కుదించి మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ఆరెండర్ కాలనీ ప్రజలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో విలీనం కావడంతో విస్తరణ పెరిగింది అందులో భాగంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఓటర్ల లిస్టు ప్రకారం పదిహేను వేల ఓట్లు దాదాపు ఉండగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో 32 వార్డులు అవుతాయని ప్రజలకు పరిపాలన సులువుగా అందుతుందని ఆశించారు ఇది వరకే 20 వార్డులు ఉండగా ముంపు గ్రామాలను 8 గ్రామాలు కలపడం వలన పాత వార్డులు అన్ని చిన్నాభిన్నం అయిపోయి వార్డులలో ఓటర్లను కూడా భారీగా పెంచి మున్సిపాలిటీని మొత్తం గందరగోళంగా మార్చడం జరిగింది. దీనిని పూర్తిగా సరిచేసి ముంపు గ్రామాలను ప్రత్యేక వార్డులుగా విభజించాలని ఈరోజు గజ్వేల్ కి విచ్చేసిన కలెక్టర్ గారికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు గారు, ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు గారు, టిఆర్పి నాయకులు ప్రజ్ఞాపూర్ నర్సింలు, బాకీస్వామి. కరీం. రవి. ప్రభుదాస్. మైసవిజయ్. దయ్యాలయాదగిరి. మరియు వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# గొర్రె, మేకలకు నులిపురుగుల నివారణ మందుల పంపిణి

**బెజ్జంకి,డిసెంబర్ 31(మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోనీ గాగిల్లాపూర్



గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ హరిత, గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు గొర్రెలు, మేకలకు, పశువులకు నులిపురుగుల(నట్టల) నివారణ మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పశువుల నివారణ కోసం ఉచితంగా మందులు పంపిణి చేస్తున్నదని రైతులు మీ యొక్క పశువులకు కాలానికి అనుగుణంగా తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ,వార్డు సభ్యులు బండిపల్లి రమేష్, తడ్కపల్లి పవన్, కళ్లేపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పైడిపల్లి శంకర్, తూముల గంగయ్య, బీరయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని సన్మానించిన సుధాకర్ గుప్త



**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి సుధాకర్ గుప్తా మాట్లాడుతూ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూతురు ఆంక్ష రెడ్డి చిన్న వయసులో డిసిసి అధ్యక్షురాలుగా ఎన్నికవడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేసి రాష్ట్ర ఉపాధ్యాక్షరాలుగా సేవలు అందిస్తూ ఇటీవల డిసిసి అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సర్పంచ్ అశోక్ రెడ్డికి ఘన సన్మానం




**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పిడిచే డ్ సర్పంచ్ అశోక్ రెడ్డిని బుధవారం గజ్వేల్ లో ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య నాయకుడు సుధాకర్ గుప్తా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ అశోక్ రెడ్డి ప్రముఖ న్యాయవాదిగా విశేష సేవలు అందిస్తూ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ గా ఎన్నికై మండల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని పిడిచేడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు అలాగే అశోక్ రెడ్డి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు స్వీకరించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, గాల్ రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# పేదల కష్టాలు గుర్తించిన జననేత తలారి వెంకటేశ్వరరావు



**-బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికోసం పరితపించిన తలారీ...**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి...**

**-పార్టీ విస్తరణకు వెంకటేశ్వరరావు చేసిన కృషి మరువలేనిది...**

**-నేటి తరం కమ్యూనిస్టులకు తలారి వెంకటేశ్వరరావు ఆదర్శం...**

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు...**

**మధిర, డిసెంబర్31( మన వార్త):** పేద ప్రజల కష్టాలు గుర్తించి వారికి సేవలందించడం ద్వారా అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు జననేతగా ఖ్యాతిపొందారని,అయన అందించిన నిస్వార్ధ సేవల ఫలితంగానే మహబూబాద్ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి నిబలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అన్నారు.బుధవారం మహబూబాద్ సిపిఐ మాజీ సహాయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరావు 13వ వర్ధంతి వేడుకలు దెందుకూరు గ్రామంలో అయన స్మారక స్థూపం వద్ద ఘనంగా జరిగాయి.ముందుగా నేతలు వెంకటేశ్వరరావు స్మారక స్థూపానికి నేతల పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో మందడపు రాణి,తోట రామాంజనేయులు మాట్లాడారు.సిపిఐ వందేళ్ళ పూర్తి చేసుకున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అందులో తలారి వెంకటేశ్వరరావు ఒకరిని అన్నారు.తలారి వెంకటేశ్వరరావు మధిర మండలం దెందుకూరు గ్రామంలో జన్మించి మొదటి నుండి ఆయన తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం వెంకటేశ్వరరావు చేసిన కృషి మరవలేనిది అన్నారు. తలారి మహబూబాద్ లో పనిచేస్తూ రోజుల్లో ఆయనతో కలిసి అనేక రాష్ట్రస్థాయి ఉద్యమ,భూ పోరాటాల్లో పాల్గొన్నామని తెలిపారు.పేదల కోసం ఖమ్మం మహబూబాద్ జిల్లాలో వెంకటేశ్వరరావు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు.ఆయన్ని ఆదర్శంగా తీసుకొని మహబూబాద్ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు.ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించి, కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను మరింత పెంచారన్నారు.ఆయన సేవలకు గుర్తుగా మహబూబాద్ లో తలారి వెంకటేశ్వరరావు నగర్ గా ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, పరుచూరి రాము,మచ్చ వెంకటేశ్వరరావు, సిపిఎం నేత రామ నరసయ్య, జల్లా బ్రహ్మం,పున్నవెల్లి అప్పారావు,తలారి రమేష్, దయామని,తలారి ఏడుకొండలు,కరుణమ్మ, ఉద్దండు,నాగేంద్రమ్మ, కోటమ్మ,సుధా,నంద్రు పుల్లారావు,తలారి మహేష్ శిరీష,రమణ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక డిజిటల్ అక్షరాస్యతపైలిఅవగాహన సదస్సు



**మధిర, డిసెంబర్ 31( మన వార్త)** మధిర మండలం దెందుకూరుగ్రామంలో ప్రభుత్వ రంగ సంస్థ దెందుకూరు కి చెందిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రవేశపెట్టే పథకాలపై ప్రజలకు నాబార్డు వారి ఆర్థిక అక్షరాస్యత నిధుల సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు ముందుగా కళాజాత బృందం వారు బ్యాంకు ద్వారా అందించే పథకాలను వివరించారు ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ బూసా కిరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ 20 చెల్లిస్తే రూ 2 లక్షల వరకు ప్రమాదం బీమా వర్తిస్తుందన్నారు జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ 436 చెల్లిస్తే జీవిత బీమా రు 2 లక్షలు వర్తిస్తుందని జన్ దన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా తెరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో దెందుకూరు గ్రామ ప్రజలు గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్



**జహీరాబాద్, డిసెంబర్ 31 (మన వార్త):** పక్షం రోజుల క్రితం ఎన్నికైన గుర్జువాడ సర్పంచ్ ప్రియాంక రాజేందర్ ఆ గ్రామ ప్రజా సమస్యల పరిష్కార దిశలో నిమగ్నమయ్యారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం గుర్జువాడ గ్రామంలో ఉన్న మూడు బోరు బావులు చాలా రోజులుగా మరమ్మత్తులకు నోచుకోక గ్రామ ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ కు గ్రామ నీటి సమస్యపై ముందే అవగాహన ఉండడంతో వెంటనే సొంత ఖర్చులతో బోరు బావులను మరమత్తులు చేయించారు. సర్పంచ్ గా గెలిచిందే తడువుగా గ్రామ అభివృద్ధి పనుల బాట పట్టారని సర్పంచ్ ప్రియాంక రాజేందర్ ను గుర్జువాడ గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# బోనకల్ జగ్గయ్యపేట రోడ్డులో బొగ్గు లారీ బోల్తా



**-భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం...**

**మధిర, డిసెంబర్31( మన వార్త):** మధిర నియోజకవర్గం, బోనకల్ మండల పరిధిలోని బోనకల్□జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై బొగ్గుతో వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బోల్తా పడింది. లారీ రోడ్డుపై అడ్డంగా పడటంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.నినిసమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. క్రేన్ సహాయంతో లారీని ప్రక్కకు తొలగించారు. ప్రమాదంలో ఎవరికీ ప్రాణహాని జరగలేదని అధికారులు తెలిపారు. అయితే బొగ్గు రోడ్డుపై చెల్లాచెదురుగా పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నిలారీ బోల్తా పడడానికి కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఆర్థిక సాహాయం

**కల్వకుర్తి డిసెంబర్ 31 మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లిగ్రామపంచాయతీకి చెందిన మూడవత్ బద్దెమ్మ మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది.ఈ విషయం మాజీ మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి.ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీ చైర్మన్ స్థానిక మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కితెలియజేయడంతో మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఇట్టి సహాయాన్ని ఇమ్రాన్ ద్వారా



కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.అలాగే మృతురాలి కుటుంబానికి సీనియర్ నాయకులు ఓరిగంటి వెంకట్ రెడ్డి 3000రూపాయలు మాయలపల్లి ప్రవీణ్ రెడ్డి 2000 ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడ్డి మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్. డిప్యూటీ సర్పంచ్ బూత్కూర్ వెంకటరెడ్డి. కృష్ణారెడ్డి. శేఖర్ గౌడ్. ప్రదీప్ రెడ్డి. బక్కిమహేష్. రాజీవ్ గాంధీ. వార్డ్ మెంబర్స్ వెల్దండ ప్రమోద్ కుమార్. మల్లెమొగల రాజేష్. బండగల జంగయ్య. టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బి.యాదయ్య. మాయలపల్లి ప్రవీణ్ రెడ్డి. కోటిరెడ్డి యాదగిరి రెడ్డి.బోయిని శేఖర్. యాదయ్య. బి.శీను. సత్తయ్య. బి రామచంద్రయ్యా. అంజయ్య. పాల్గొనడం జరిగింది.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించిన అధికారులు

**చేగుంట డిసెంబర్ 31 ని( మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ లో పౌర హక్కుల దినం సందర్భంగా చేగుంట తాసిల్దార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతినెల 30వ తేదీన మండలంలోని ఏదో ఒక గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీలకు జరిగే అన్యాయాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. గ్రామంలో ఎక్కడైనా రెండు గ్లాసుల విధానం మరియు గుడిలోకి ఎస్సీ, ఎస్టీలను ప్రవేశం నిరాకరించినట్లు అయితే, బాణమతి పేరుతో వ్యక్తులను చంపడం లాంటివి కులం పేరుతో దూషించినట్లయితే చట్టం 1955 ప్రకారం 6 నెలలు తగ్గకుండా గరిష్టంగా ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుంది. ఇలా చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు నమోదు చేసి డిఎస్ పి అధికారితో విచారణ చేయబడుతుంది. ఎస్సీ ఎస్టీల కోసం ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ల సౌకర్యం ఉంటుంది ఐదవ తరగతి నుండి 8 వ తరగతి వరకు బాలురకు వెయ్యి రూపాయలు, బాలికలకు 1500 రూపాయలు, అలాగే తొమ్మిది పది చదివే బాలురకు 3500 బాలికలకు 3500 ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుందని. ఇలా ఎస్సీ ఎస్టీలకు అన్ని విధాల సహకారం ప్రభుత్వపరంగా ఉంటుంది.కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శివప్రసాద్, ఎస్సై బిఖ్యా నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, ఆర్ ఐ లు జయభారత్ రెడ్డి, సుజాత, పంచాయతీ ఈవో వెంకటేష్,సర్పంచ్ స్రవంతి సతీష్, ఉపసర్పంచ్ రఫీ, వార్డ్ సభ్యులు వంశీ, సాయిబాబా, ఎల్లేష్, లింగం, మహేష్, ఎస్సీ కాలనీ ప్రజలు పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంద అనన్య పుట్టినరోజు వేడుక



**మధిర డిసెంబర్31( మన వార్త ):** మధిర నియోజకవర్గం, బోనకల్ మండల కేంద్రం స్థానిక ఎస్సీ కాలనీ చెందిన మన సాక్షి గుంతక న్యూస్ రిపోర్టర్ మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్ – రామలక్ష్మి దంపతుల ముద్దుల కుమార్తె మంద అనన్య జన్మదిన వేడుకలను కమ్యూనిటీ హాల్ నందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాతయ్య నాయనమ్మ మంద ప్రకాష్ రావు-యశోద,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మిత్రులు బిపి నాయక్,మరీదు గురుదత్తు గౌడ్,టిఆర్ఎస్ సిపిఎం పార్టీ వార్డు మెంబర్లు అంతోటి సునీత అంతోటి శ్రీను,ఉప్పర శ్రీను ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్నం,ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ అంతోటి రవి ప్రసాద్ తోటపల్లి జయరాజు, మంద నగేష్ లక్ష్మి పెద్దమ్మలు పెదనాన్నలు బాబాయిలు పిన్నమ్మలు అన్నయ్యలు అక్కలు కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ఏ.పి డిప్యూటీ సీఎం కొండగట్టు పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**–డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేయాలి...**

**– జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్...**

**కొండగట్టు,డిసెంబర్ 31(మన వార్త ప్రతినిధి )** జనవరి 3 న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మరియు జిల్లా ఎ.స్పీ అశోక్ కుమార్ పరిశీలించారు.డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, సభ స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేసారు.అనంతరం హెలిపాడ్, శిలా పలకం మరియు గుడి ఆవరణ ప్రదేశం ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎ.స్పీ శేషుద్రిని రెడ్డి, జగిత్యాల ఆర్. డి. ఓ మధుసూదన్, ఆలయ ఈఓ శ్రీకాంత్ రావ్,జగిత్యాల డి. ఎస్పీ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అల్టిట్యూడ్ పాఠశాలలో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

**ఎల్కతుర్తి, డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** అల్టిట్యూడ్ హై స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలు, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.నిఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, నూతన సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి, మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభకరంగా ఉండాలని కోరుతూ విద్యార్థులు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.నికార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు.నిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, సరిత, లావణ్య, శ్వేత, మమత, కవిత, శ్రావణి, గీత, కావ్య, స్వప్న, రమ్య, మౌనిక, సురేష్, ఆశా బేగం, కృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి నమూనాలు నేల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు



**రామాయంపేటని డిసెంబర్ 31ని( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోమటిపల్లి గ్రామ శివారులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఈరోజు వ్యవసాయ శాఖ కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్కూల్ సాయిల్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనాల ప్రాముఖ్యత, నేల సంరక్షణ పద్ధతులపై ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ద్వారా రైతులకు మట్టి పరీక్షల అవసరం, ప్రయోజనాలపై అవగాహన పెంపొందించడమే నిఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.నిఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీ శంభాజీ నల్కర్ శాస్త్రవేత్త శ్రీ ప్రతాపరెడ్డి పాల్గొని, మట్టి నమూనా సేకరణ విధానం, నేల సారాన్ని కాపాడుకునే చర్యలు, సాయిల్ హెల్త్ కార్డు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు.నికేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నేల సంరక్షణపై అవగాహన కల్పించి, వారి ద్వారా రైతులకు మట్టి పరీక్షలు చేయించడం వల్ల కలిగే లాభాలు, పరీక్ష ఫలితాల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.నిఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలూరి రమేష్ చేతులు మీదుగా వాసవి క్లబ్ క్యాలండర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి. డిసెంబర్ 31 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం కల్వకుర్తి లో వాసవి క్లబ్ కె.సి.జి. ఎఫ్.కల్వకుర్తి మరియు వాసవి వనిత క్లబ్ కల్వకుర్తి 2026 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించడం జరిగింది.ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరి రమేష్ బాబుమరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ కల్వ హరికృష్ణ,క్యాబినెట్ ట్రెజరర్ చిదిరె శ్రీనివాసులు,డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలిమిచర్ల గోపాల్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ చిగుళ్లపల్లి శ్రీధర్,క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ గుగ్గిళ్ళ శంకర్, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, దాచేపల్లి మనోహర్ ఈకార్యక్రమానికి హాజరయ్యారు.2026 సంవత్సరానికి నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు బాదం హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ముఖ్య అతిథి రమేష్ బాబుచే క్యాలండర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గోవిందు సంతోష్ కోశాధికారి మాచిపెద్ది రవికుమార్ వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సాయి లక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోవిందు మౌనిక, కోశాధికారి మాచిపెద్ది కల్పన, ఆర్యవైశ్య సంఘం కల్వకుర్తి మండల అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, అవోప అధ్యక్షులు కలిమిచర్ల రాఘవేందర్, కల్వ రమేష్, పిఎస్ఎన్ గుప్తా, గుబ్బ కిషన్, గుబ్బ ప్రభాకర్ మరియు వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## జనవరి 2వ తేదీన చేగుంటలో రగ్బీ క్రీడాకారుల, క్రీడాకారిణిల ఎంపిక

**చేగుంట డిసెంబర్ 31ని( మన వార్త ప్రతినిధి )** వచ్చే సంవత్సరం జనవరి 2వ తేదీన చేగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అండర్ 15 సెమీ టాకిల్, అండర్ 18 టాకిల్ రగ్బీ పోటీలు ఉన్నాయని రబ్బీ కోచ్ కర్ణం గణేష్ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి ఒక సంయుక్త ప్రకటనలు తెలిపారు, ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు, క్రీడాకారిణీలు రెండవ తేదీ ఉదయం 9 గంటల వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కు రావాలని, అలాగే వారు తమ వెంట బోనాఫైడ్, ఆధార్ కార్డ్, టెన్త్ మెమో జిరాక్స్ కాపీలు,2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని వారు తెలిపారు. అండర్ 15 లో పాల్గొనే క్రీడాకారులు, క్రీడాకారిణీలు 01-01-2011 జన్మించిన వారే ఉండి 2012,2013 వాళ్ళు అర్హులని, అలాగే అండర్ 18 లో పాల్గొనే క్రీడాకారులు క్రీడాకారిణీలు 01-01-2008, 2009, 2010 లో జన్మించిన వారు అర్హులని వారి తెలిపారు. ఈ టోర్నమెంట్ లో సెలెక్ట్ అయినవారు సూర్యాపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.పూర్తి వివరాలకుని9666632023,9573296678ని9704240345,8688355456నినెంబర్లలో సంప్రదించగలరనీ తెలిపారు.


## జీవో 252 సవరించాలి జర్నలిస్టు సమాజానికి న్యాయం చేయండి

**–ప్రభుత్వ విప్ కు జర్నలిస్టుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో వినతి....**

**వేములవాడ డిసెంబర్ 31 (మన వార్త)** జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల విషయంలో, కొత్త మార్గదర్శకాలతో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 252లో కొన్ని సవరణలు చేసే విధంగా చూడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే హెచ్ 143) రాజన్న సిరిసిల్ల జిల్లా సంఘం డిమాండ్ చేస్తుంది. బుధవారం టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధి బృందంతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కలిసి జీవో ను సవరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోనిప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తూ ప్రజా పాలన ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ల జారీ కోసం జీవో 252 తీసుకురావడం అభినందనీయమన్నారు. అయితే ఈ జీవోలోని కొన్ని నిబంధనలతో ఇప్పటి వరకు అక్రిడిటేషన్లు కలిగిన దాదాపు 10 వేల మందికి నష్టం జరిగే ప్రమాదం ఉందనినితెలిపారు.డెస్క్ జర్నలిస్టులు, ఫీల్డ్ జర్నలిస్ట్ అన్న తేడా లేకుండానిఅందరికీ అక్రిడిటేషన్లు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీయూడబ్ల్యూజే అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వ విప్ స్పందిస్తూ అయ్యండి పిఆర్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. త్వరలోనే అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా టెంజు అధ్యక్షుడు ఇరుకుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శులు సామల గట్టు, మహమ్మద్ అజీమ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టు పాల్గొన్నారు.



## సి.ఓ.ఈ అలుగునూరు ప్రతిభా కేంద్రాన్ని జీ.వో. ఎం.ఎస్. నంబర్ 78 ప్రకారం నడపాలి



**–ప్రభుత్వ విప్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వినతి...**

**–బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్...**

**వేములవాడ డిసెంబర్ 31 (మన వార్త )** దివంగత ముఖ్యమంత్రి క్రీ,,శే వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వెనుకబడిన ప్రాంతంగా ఉన్నటువంటి ఉత్తర తెలంగాణలోని దళిత నిరుపేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్రభుత్వ గురుకుల విద్యను అందజేయాలనే గొప్ప సంకల్పంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక జీవోతో .వో.ఎంఎస్. నంబర్ 78, తేది: 13-10-2006 ప్రకారం ఏర్పాటు చేయబడిన సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల/ కళాశాలనే అలుగునూరు/కరీంనగర్ సి.ఓ., ఈ కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ/అధ్యాపకులను వివిధ పాఠశాలలకు బదిలీపై పంపించి తాత్కాలిక ప్రాతిపదికన బోధించే ప్రైవేటు ఉపాధ్యాయ/అధ్యాపకుల చేత బోధన చేయిస్తూ దళిత నిరుపేద విద్యార్థులకు తీవ్ర నష్టం చేకూర్చారు, ప్రస్తుతం ఈ విద్యాసంస్థ తన పూర్వ ప్రతిష్టను కోల్పోయే స్థితిలో ఉంది, దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం కల్పించేందుకు తర్ఫీదును ఇచ్చే ఈ పాఠశాలను కేవలం బాలికలకే కేటాయించి, ప్రైవేటు వారి చేత బోధన చేయిస్తూ, బాలురకు అత్యుత్తమ విద్యాసంస్థను దూరం చేయడమే కాకుండా, ప్రస్తుతం చదువుతున్న బాలికలకు అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ అధ్యాపకులను దూరం చేసి తీవ్రమైనటువంటి అన్యాయం చేశారు, ఇప్పటికైనా జరిగిన నష్టాన్ని సవరించి, యధావిధిగా కళాశాలను నడిపేందుకు తగిన చర్యలను ప్రభుత్వపరంగా తీసుకొని దళిత విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యానికి అనుగుణంగా యధావిధిగా కొనసాగించేందుకు ఉమ్మడి జిల్లాలోని ముఖ్య నాయకులందరూ ఏకతాటిపై ఉండి ఈ విద్యాసంస్థను కాపాడవలసిందిగా మనవి చేశారు

## వేములవాడలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బ్రోచర్ విడుదల...**

**– రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పాల్గొననున్న క్రీడాకారులు....**

**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త)** వేములవాడని పట్టణంలో నిర్వహించబోయే ఒ కినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీల బ్రోచర్ విడుదల కార్యక్రమం వేములవాడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.నిఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కరాటే పోటీల బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సబ్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, సీనియర్ కరాటే బ్లాక్ బెల్ట్ గ్రహీత అవధూత రజినీకాంత్ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, నిర్వాహకులు అబ్దుల్ మన్నన్, సీనియర్ జర్నలిస్ట్ లాయక్ పాషా, అకాడమీ సీనియర్ బ్లాక్ బెల్ట్ లు గ్రహీతలు మంగళగిరి శ్రీనివాస్, దండు గల తిరుపతి, శంకర్, లోలోపు రాజు, మానపాటి తిరుపతి, కనకరపు రాజశేఖర్, కావ్య, ఫర్హాన్ అబ్బాసి, బోదుగే శ్యాం కుమార్ పాల్గొన్నారు.నిఇట్టి పోటీలు ఫిబ్రవరి 8 తేదీన స్థానిక వేములవాడ పట్టణం శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని,నితెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నుండి క్రీడాకారులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.



## పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం

**సిద్దిపేట జిల్లా డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు. నడింపల్లి వెంకట రామకృష్ణ రాజు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ( ఏఎస్ఐ), రైపోల్ పోలీస్ స్టేషన్ , ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది పనిచేయడం జరిగింది. కాసుల ఉమా రెడ్డి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ( ఏఎస్ఐ), గజ్వేల్ పోలీస్ స్టేషన్,ఉద్యోగ ప్రస్థానం కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో సిద్దిపేటలో పనిచేయడం జరిగింది. పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ., ఐపిఎస్ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ఈరోజు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అడిషనల్ డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి.డిసెంబర్ 31 మనవార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామపంచాయతీ లోవద్దే బాలమ్మ అకస్మాత్తుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎలాంటి సహాయం చేయడానికి అయినా తను ఉంటానని తమ వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాఘవేందర్. మరియు వార్డ్ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. పెద్దలు.మరియు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**-నిందితుడికి 5 రోజుల జైలు శిక్ష...**
**-సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 31, ( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తిని బుధవారం కోర్టులో హాజరుపరుచగా , కోర్టు తీర్పు వెల్లడించింది.నినిందితుడికి జైలు శిక్ష:వడ్లూరి బాబు అనే వ్యక్తి గతంలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. అప్పట్లో కోర్టు విధించిన చలానాను చెల్లించకపోవడమే కాకుండా, మళ్ళీ రెండోసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం అతనికి 5 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.నిఈ సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, చలానాలు సకాలంలో చెల్లించాలని సూచించారు.

## మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 31,( మన వార్త ప్రతినిధి )** మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఓపి చాలా మంది చూశారని అభినందించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు ఎవరు కూడా సెలవు తీసుకోకూడదని ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అందించిన సెలవులు మాత్రం ప్రతి సిబ్బంది వినియోగించుకోవాలని లేనియెడల జీతంలో కోత విధించాలని మెడికల్ ఆఫీసర్ ని ఆదేశించారు. ఫార్మాసి గదిలో మందులను తనికి చేశారు. ఆయా సీజన్ లకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన మందులు వాడకూడదని ఫార్మాసిస్ట్ ను ఆదేశించారు. ల్యాబ్ గదిని పరిశీలిస్తూ పరీక్షల వివరాలు ఆరా తీశారు. పరీక్షలు నిర్వహించడానికి అన్ని పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. పి ఎచ్ సి వచ్చే రోజులకు మెరుగైన వైద్యం అందించాలని గర్భిణీ మహిళలను నేల వారిగా మానిటర్ చేసి ప్రభుత్వ దవాఖానలో ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందిని ఆదేశించారు.




# అనంతారంలో అభివృద్ధిపై సమీక్ష



**ఇల్లంతకుంట,డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు బుధవారం గ్రామస్థాయి అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు.గ్రామ అభివృద్ధి,ప్రజలకు అందాల్సిన సేవలు సక్రమంగా అమలయ్యేలా అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యం, రెవెన్యూ, శాంతిభద్రతలు, విద్యుత్ సరఫరా,వ్యవసాయం,విద్య,అంగన్వాడి సేవల విషయంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ప్రజలకు సంబంధించిన పనులు ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ,రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖ,విద్యుత్ శాఖ,వ్యవసాయ శాఖ,విద్యాశాఖ,అంగన్వాడి,ఫీల్డ్ అసిస్టెంట్ తదితర గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా అన్ని శాఖలు కలిసి పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## ఉప్పల వెంకటేష్ సేవలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఇండిపెండెంట్ సర్పంచ్ ఉప సర్పంచ్ అభ్యర్థులు



**కల్వకుర్తి డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండల మాజీ జడ్పీటీసీ & తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్.పార్టీ లో చేరిన పెద్దూర్ తాండ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కేతావత్ శ్రీను నాయక్.తాండ అభివృద్ధి కోసం పూర్తిగా సహకరిస్తానని గ్రామంలో డిప్యూటీ సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్ అందరిని కలుపుకొని తండాను అభివృద్ధి చేసుకోవాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత వెంకటేష్ తెలిపారు.సర్పంచ్ శ్రీను నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో చేరడానికి ముఖ్య కారణం కెసిఆర్ పాలనలో చేసిన అభివృద్ధి ని చూసి ఆకర్షతులై తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ పార్టీలకు సంబంధం లేకుండా నిరుపేద ప్రజలకు చేస్తున్న సేవలకు గుర్తిస్తూ పార్టీ లో చేరుతున్నానని పార్టీ లకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేస్తా అని ఇండిపెండెంట్ సర్పంచ్ శ్రీను నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్.పార్టీ లో చేరిన వారు గ్రామ పెద్దలు టిక్య నాయక్. తర్య నాయక్.రమేష్ నాయక్. కిషన్ నాయక్.రవి నాయక్. గ్రామ యువకులు మల్లేష్. మహేష్. మల్లేష్. నరసింహ భాస్కర్. కళ్యాణ్. ప్రవీణ్. వినోద్.రాజ్ కుమార్.బిచ్చరవి.నర్సిమా.భీమా. రాజెందర్. శ్రీను.తదితరులు ఉన్నారు.

## మట్టి నమూనా పరీక్షలపై విద్యార్థులకు అవగాహన...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులకు మట్టి నమూనా పరీక్షలపై కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి నమూనా సేకరించే పద్ధతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్టులు ఎస్డీ నల్కర్, ప్రతాప్, సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మిప్రవీణ్ తో పాటు తెలంగాణ మోడల్ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతు దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రైతుల వేషాధారణలో కూరగాయలను అమ్ముతూ, వివిధ కూరగాయలను పండించే విధానాన్ని వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, దేశానికి అన్నం పెట్టే రైతును గౌరవించడం మనందరి బాధ్యత అని, మనం తినే తిండి వెనక రైతు పడే కష్టం మర్చిపోకూడదని తెలిపారు. వృత్తులన్నింటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని, అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులందరికీ మనం ఎప్పటికీ ఋణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలోనిపాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు నూకల సునీత, తిరుమల, ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు ఐ హెప్సిబా, సునీత, మంగ దేవి, లావణ్య, విద్యార్థులు నిపాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు ప్రజా నాయకుడు తలారి వెంకటేశ్వరరావు

**-అమరుల ఆశయాల సాధనకు పునరంకితమవుదాం...**
**-పార్టీ విస్తరణకు వెంకటేశ్వరరావు చేసిన కృషి మరువలేనిది...**
**-మున్సిపల్ మాజీ సిపిఐ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి...**

**మహబూబాబాద్ డిసెంబర్ 31( మన వార్త )** పేదవర్గాల అభ్యున్నతి కోసం,పార్టీ విస్తరణకు నిరంతరం కృషిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజానాయకుడు అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు అని ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళిఅని మహబూబాబాద్ మున్సిపల్ మాజీ సిపిఐ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి అన్నారు.బుధవారం మహబూబాబాద్ మాజీ సీపీఐ సహాయ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ ఏరియాలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.తొలుత నేతలు వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో విజయ్ సారథి మాట్లాడుతూ,తలారి వెంకటేశ్వరరావు తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని తెలిపారు.మహబూబాద్ ప్రాంతంలో పార్టీ విస్తరణకు తలారి వెంకటేశ్వరరావు యెనలేని కృషిచేశారని, అనేక ప్రజా,రైతు ఉద్యమాలు నిర్మించి సమస్యల పరిష్కారంకోసం శక్తివంచన లేకుండా కృషిచేశారన్నారు.మహబూబాబాద్ జిల్లా నాయకుడిగా ప్రతి పోరాటంలో అగ్రభాగాన నిలిచాడని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తుగా పార్టీ ఏర్పాటు చేసిన కాలనీకి తలారి వెంకటేశ్వరావు పేరు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు.అయన ఆశయాలు సాదించేందుకు నేటితరం నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తలారి కుమారి,పెరుగు కుమార్, రేషపల్లి నవీన్,చింతకుంట్ల వెంకన్న,వెలుగు శ్రవణ్,నర్రా శ్రావణ్,ఆబోతు అశోక్,జలగం ప్రవీణ్,వంకాయలపాటి చిరంజీవి,మిర్యాల మల్లికార్జున్,రాగం మల్లయ్య,పూల భద్రయ్య, చిలువేరు వికాస్,మంద శంకర్,ఐలయ్య,శ్రీనాద్, బాలాజీ,వేణు,కృష్ణ,వెంకన్న,నర్సమ్మ,రాజు,శ్రీనివాస్, రవి,రాంప్రసాద్,లక్ష్మి,రమ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తుందని తెలిపారు. మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో ప్రోత్సహిస్తూ, పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, హాజీపూర్ మండల తహశీల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ప్రచారం అవుతున్న అంశాలు అవాస్తవం

**-ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం...**
**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయ్ జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని సోషల్ మీడియాలో జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ




విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జల్ సంచాయ్ జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయస్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఎస్ఆర్, డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్ లో అప్ లోడ్ చేయడంతో పాటు పనుల జియో టాగింగ్ జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి పబ్లిక్ పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సైతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్ లో ఫోటో అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. జల్ సంచాయ్ జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎంబి, మస్టర్ లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర కృషికి అభినందన



**మంచిర్యాల, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక నిబద్ధతతో, నిరంతర అధ్యయనానికి నిదర్శనంగా 34 పుస్తకాలు చదివి, విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోకెనపల్లి శ్రీనివాస్ ను, క్రమశిక్షణ, బాధ్యత, అంకితభావంతో నిరంతర సేవలతో విద్యా వ్యవస్థకు ఆదర్శంగా నిలిచి ఒక్క రోజు కూడా సెలవు పెట్టకుండా సేవలందించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శివ రామ కృష్ణను, న్యాయసేవల్లో నిజాయితీ, సమన్వయ దృక్పథంతో ప్రజలకు న్యాయం అందిస్తున్న లీగల్ మీడియేటర్, అడ్వకేట్ రాజలింగు మోతె లను బుధవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం కార్యాలయంలో సన్మానించారు.

## పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు నమోదు చేయాలి

**-ఎరువుల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలి...**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**
**-పెద్దూర్ పీఏసీఎస్, సిరిసిల్లలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్ లో తనిఖీ...**

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ - 31 (మన వార్త)** ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతుల పట్టాదారు పాస్




పుస్తకం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్, పెద్దూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిముందుగా ఆయా షాపుల్లో ప్రస్తుతం రిజిస్టర్, స్టాక్ ఎరువుల నిలువలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని బస్తాల ఎరువులు విక్రయించారో ఆరా తీశారు.నిఇప్పటిదాకా విక్రయించిన ఎరువుల, రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.నిఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫెర్టిలైజర్ షాప్ లు ఉదయమే తెరవాలని, సాగుకు అనుగుణంగా ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిపరిశీలనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంగంలో కొత్త కమిటీ నియామకం...


**-అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి సహా పూర్తి కమిటీ ఏర్పాట్లు..**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని మున్నూరు కాపు సంగం సభ్యులు బుధవారం మండలంలోని నూతనంగా మున్నూరు కాపు సంగం మండల కమిటీని



ఏకగ్రీవంగా నియమించారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి ప్రధాన బాధ్యత కలిగిన కొత్త కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు.సభలో నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షుడు బాలయ్య, ప్రధాన కార్యదర్శి సింగరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు సిద్ధం నరసయ్య,ఉపాధ్యక్షులు వరాల రాజు,కోశాధికారి పుట్ట కుమార్,సహాయ కార్యదర్శి బత్తుల స్వామి వీరందరూ ఏకగ్రీవంగా నియమించబడ్డారు,అలాగే సలహాదారులు, కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి సింగరి శ్రీనివాస్,మాకు కేటాయించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాం.సంఘం అభివృద్ధి,సభ్యుల శ్రేయస్సు కోసం ప్రతిరోజూ కృషి చేస్తాం.సభ్యుల సలహాలు,సమన్వయం ద్వారా ఏకగ్రీవంగా ముందుకు సాగాలనుకుంటున్నాము అన్నారు.నూతన అధ్యక్షుడు బాలయ్య కూడా మాట్లాడుతూ,కొత్త కమిటీతో మున్నూరు కాపు సంగం మరింత బలంగా,సమగ్రంగా కార్యకలాపాలను కొనసాగించనుంది.ప్రతి సభ్యుడి భాగస్వామ్యం,సహకారం అత్యంత అవసరం అన్నారు.మండలంలోని మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## దుబ్బాక తహసిల్దార్ మండలం మున్సిపల్ కార్యాలయం క్షేత్రస్థాయిలో పరిశీలన



**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 31,( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా దుబ్బాక తహసిల్దార్ కార్యాలయం దుబ్బాక మండలం సంబంధించి దుబ్బాక మున్సిపల్ కార్యాలయం లో మున్సిపాలిటీ పరిధిలోని ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నిఎలెక్టోరల్ మ్యాపింగ్ 100 శాతం పూర్తి చెయ్యాలి. ఆయా వార్డుల వారిగా బిల్ కలెక్టర్ లు, సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న వారిపైన దృష్టి సారించి ఒక్క ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించేలా వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చేసే ప్రక్రియను పరిశీలించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర నష్టం



**మంచిర్యాల, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సకాలంలో పనులు పూర్తి అవ్వక గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. యాసంగి సీజన్ ప్రారంభం అయ్యి రైతులు నార్లు వేసుకున్న ఇప్పటికీ గూడెం ఎత్తిపోతల నుండి మంచిర్యాల నియోజకవర్గ రైతులకు సాగు నీరు విడుదల చేయకపోవడంతో బుధవారం దండేపల్లి మండలం గూడెం లిఫ్ట్ ను బీజేపీ నాయకులతో కలిసి ఆయన సందర్శించి, సంబంధిత అధికారులతో నీటి విడుదల జాప్యం పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మోటార్ల ప్యానెల్ పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగు నీరు విడుదల చేయాలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఎలక్ట్రిక్ ప్యానల్ పనులు ప్రారంభం అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగు నీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో రైతులకు సాగు నీరు అందించక మోసం చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గత రెండు సంవత్సరాలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి, జనవరి 5,2026 లోగా పనులు పూర్తి చేసి దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాధవరపు వెంకటరమణ రావు, బందేల రవి గౌడ్, గడ్డం స్వామి రెడ్డి, గోపతి రాజయ్య, వీరమల్లు హరి గోపాల్, ఎనగందుల కృష్ణ మూర్తి, బియ్యాల సతీష్ రావు, రమేష్ జైన్, బేతు రవి, మొరుపుటాల తులసి, పత్తిపాక సంతోష్, బత్తుల శేఖర్, గడికొప్పుల సురేందర్, పయ్యావుల నాగేందర్, చుంచు గిరిధర్, దుమ్మని సత్తయ్య, కరుకూరి మధుకర్, కాంద్రపు వంశీ, కిరణ్, ధార శేఖర్, వనపర్తి రాకేష్, బొలిశెట్టి అశ్విన్, అజ్మీరా ఈశ్వర్ నాయక్, పెట్టం శ్రీరామ్, మడిపెల్లి సత్యం, కొట్టే ప్రశాంత్, ముత్తె వెంకటేష్, హనుమాండ్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**-గజ్వేల్ ఏసిపి నరసింహులు...**



**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కాసుల ఉమ్మారెడ్డి, 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఈరోజు పదవి విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి ఆధ్వర్యంలో గజ్వేల్ పిఎన్ఆర్ గార్డెన్ లో వీడ్కోల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా విధులు నిర్వహించి ఆరోగ్యంగా రిటైర్ అవుతున్న ఉమ్మారెడ్డిని అభినందించి వారి యొక్క కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేయడం జరిగింది. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని కొనియాడారు. తెలిపారు.నిపోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. నిగజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, మరియు ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఉమ్మారెడ్డి నిర్వహించిన విధుల గురించి ఉమ్మారెడ్డి పోలీస్ శాఖలో అందించిన సేవలు గురించి కొనియాడారు.నిఈ కార్యక్రమంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఉమ్మారెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు



**-సరిపడినన్ని యూరియా బస్తాలు...**
**-అల్వాల గ్రామంలోని రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ...**
**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 31,( మన వార్త ప్రతినిధి )** రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని జిల్లాలో సరిపడినన్ని యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు సూచించారు.మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.నిరైతులకు యాసంగి సీజన్ లో ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా పగడ్బందిగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్ లలో యూరియా బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం. మీ ప్రాంతాల్లోని వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని మీ యొక్క పాసు బుక్ తీసుకుని వచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. కౌలు రైతులు సైతం అధైర్య పడవద్దని మీరు చేస్తున వ్యవసాయ క్షేత్ర పట్టేదర్ పాస్ బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న యూరియా కొరత కథనాలను నమ్మవద్దని ప్రతి రైతుకు యూరియా అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.నికలెక్టర్ వ్యవసాయ శాఖ ఏఓ, ఏఈఓ తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీపీసీసీ సభ్యుడు నూకల రమేష్ జన్మదిన వేడుకలు



**మందమర్రి, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** పట్టణానికి చెందిన టిపిసిసి సభ్యుడు నూకల రమేష్ జన్మదిన వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూకల రమేష్ అభిమానులు ముందుగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండి ముజాహిద్ మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో నాయకత్వం కొరత ఉన్న సమయంలో పార్టీని పటిష్ట పరచడానికి నూకల రమేష్ ఎనలేని కృషి చేశారని, నియోజకవర్గంలో ప్రతి గల్లీకి తిరుగుతూ, ప్రతీ ఇంటి గడప తట్టి, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని గుర్తు చేశారు. చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడానికి పునాది వేశారని తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఇచ్చిన హామీ ప్రకారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు నూకల రమేష్ కి రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవి రావడానికి కృషి చేయాలని, వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, అతని కష్టానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొప్పర్తి నవీన్, నడిగోట నరేందర్, రంజిత్, సల్లూరి సుధాకర్, కామెర సతీష్, అనిరుద్, వెంకటేష్, రామస్వామి, బైర్నేని రాజేష్, గుంటి మహేష్ సంతోష్, తూటి సతీష్ లు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందికి, 90,000/- రూపాయల జరిమానా




**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** మద్యం సేవించి వాహనాలు నడపవద్దు, నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దునిగజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 09 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (09) మందికి 90,000/- రూపాయల జరిమానా విధించారునిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూనిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.నిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు యం. మురళిని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026

**-చింతలపల్లి గ్రామపంచాయతీ ఏడవ వార్డు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు...**
**-నన్ను నమ్మి ఆదరించి ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు...**




**ఎల్కతుర్తి డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీ ఏడవ వార్డు ప్రజలందరికీ ప్రత్యేకించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఏడవ వార్డు మెంబర్ అడ్డూరి అనిల్ తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాను మరొకసారి చింతలపల్లి గ్రామపంచాయతీ ఏడవ వార్డు ప్రజలకు మరియు గ్రామ ప్రజలందరికీ మరొకసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## మున్సిపాలిటీ సంబంధించిన ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి నిక్షేత్రస్థాయిలో పరిశీలించారు...**

**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ100 శాతం ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని బి ఎల్ ఓ లను ఆదేశించారు. ఆయా వార్డుల వారిగా బిల్ కలెక్టర్ లు, సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న వారిపైన దృష్టి సారించి ఒక్క ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించేలా వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్ లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను యుద్ద ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలకిషన్ ను ఆదేశించారు.




## మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలి..





**జమ్మికుంట, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో కందికట్ల పద్మ వైష్ణవి బోటిక్ 2014లో ప్రారంభించి పన్నెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుదవారం 12వ వార్షికోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ ధర్మారం కు చెందిన కందికట్ల పద్మ మెప్మా, జమ్మికుంట మున్సిపల్ చేయూతతో 5,000 రూపాయలతో మగ్గం వర్క్ ప్రారంభించి నేడు లక్షల రూపాయల ఆర్థిక ఉన్నతి సాధిస్తుందన్నారు. మగ్గం వర్క్, ఎంబ్రాయిడరీ, ఎంబ్రాయిడరీ ఫోటో ఫ్రేమ్ ల తయారీతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు కాటన్ క్లాత్ ల పై స్క్రీన్ ప్రింటింగ్ చేయడాన్ని అభినందించారు. వేలాది మందికి మహిళలకు స్టిచ్చింగ్ మగ్గం వర్క్ లో శిక్షణను ఇచ్చిందన్నారు. పద్మను స్ఫూర్తిగా తీసుకొని మహిళా సంఘాలకు చెందిన మహిళలు తాము చేపట్టిన ఉపాధి వ్యాపార రంగాల్లో ఉన్నతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, మే ప్మా నుంచి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు కౌన్సెలింగ్

**-మద్యం సేవించి వాహనాలు నడపవద్దు ట్రాఫిక్ సిఐ మురళి...**

**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో వివిధ మండలాలకు చెందిన వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని బ్రీత్ ఎనలైజర్ తో చెక్ చేయగా మద్యం సేవించి ఉన్నట్లు రిపోర్ట్ రాగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మంది వాహనదారులకునిమద్యం సేవించి వాహనాలు నడపడం వద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన డ్రైవర్ల పై 10 వేల రూపాయల జరిమానా కోర్టులో విధించడం జరుగుతుందన్నారు. మరియు ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు.నిడ్రంక్ అండ్ డ్రైవ్ లో రెండవసారి దొరికితే 15వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరియు ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ ను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్ఫింగ్, ఎగుడు దిగుడు నెంబర్ ప్లేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, మద్యం సేవించి వాహనాలు నడిపే వాటిపై ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నిఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, ఏఎస్ఐ జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## పాఠశాల లో మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు...**

**గజ్వేల్ డిసెంబర్ 31 మన వార్త ప్రతినిధి** ఆహార పదార్థాలు అన్నం, ఆలుగడ్డ టమాటా, పాలకూర పప్పు, గుడ్డు చేసినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. విద్యార్థులకు భోజనం పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తూ విద్యార్థులకు రెండు కూరలు ఒకే సారి పళ్ళెంలో వెయ్యాలని విద్యార్థులకు ఏది నచ్చితే ఆ కూరతో తింటారని వంట సిబ్బందిని ఆదేశించారు. ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు రోజు విద్యార్థుల హాజరు ప్రకారం అన్నం, కూరలు సరిపడినంత వండేలా పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ పాటించాలని విద్యార్థులకు పౌష్టికాహారం రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థికి సైతం అన్నం కూరలు సరిపోకపోతే సహించేది లేదని హెచ్చరించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు చదువు మరియు భోజనం వంట సిబ్బంది భోజనం విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శివాని శ్రీరామ్ పాఠశాలపై చర్యలు తీసుకోండి




**మందమర్రి, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** పట్టణంలో శివాని పాఠశాల పేరుతో ఉన్న సంస్థ సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా శివాని శ్రీరామ్ పాఠశాల పేరుతో అక్రమంగా పాఠశాల, కళాశాల నిర్వహణ కు సిద్ధమవుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా టీచర్ల నియామకాలు చేపడుతున్నందున్న, పాఠశాలపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, టీవీయువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, బీసీయువి రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో మండల ఎంఈఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో శివాని పాఠశాల పేరుతో నడుస్తున్న విద్యా సంస్థ, ప్రస్తుతం విద్యా శాఖ నుండి ఎలాంటి షిఫ్టింగ్ అనుమతులు లేకుండానే బిల్డింగ్ నిర్మాణం సైతం పూర్తిగా పూర్తి కాకముందే, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శివాని శ్రీరామ్ స్కూల్ పేరుతో కొత్తగా పాఠశాల, కళాశాల నిర్వహణకు సిద్ధమవుతుందని ఆరోపించారు. జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం పాఠశాలలో తప్పనిసరిగా ఉండవలసిన కనీస మౌలిక వసతులు లేకుండానే, విద్యశాఖ, స్థానిక సంస్థలు, ఫైర్, మున్సిపల్, ఇతర సంబంధిత అధికారుల అనుమతులు పొందకుండానే, ఒకే క్యాంపస్ లో పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలను కలిపి నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రకటనలు, ఫ్లెక్సీలతో ప్రచారం నిర్వహిస్తూ, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమాకాలు చేపడుతున్నారన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు, విద్యార్థులకు భద్రతకు, విద్యా వ్యవస్థకు విరుద్ధమైన చర్య అని తెలిపారు. అనుమతులు లేకుండా ఇటువంటి విద్యా సంస్థలు నిర్వహించడం వలన విద్యార్థుల భద్రతకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని తెలిపారు. వెంటనే సంబంధిత విద్యా సంస్థపై తక్షణమే విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా జరుగుతున్న టీచర్ల నియామకాలు నిలిపివేయాలని, అదేవిధంగా అన్ని ప్రభుత్వ నిబంధనలు జీవో ఎంఎస్ నెంబర్ 1 ప్రకారం అనుమతులు పొందే వరకు ఏ విధమైన కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..



**జమ్మికుంట, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి18 వార్డులో ఇటీవల గుండెపోటు తో మృతిచెందిన కందుల వెంకటేష్ (42) కుటుంబ సభ్యులకు శ్రీ భక్తాంజనేయ స్వామి టీ టిఫిన్ సెంటర్ అసోసియేషన్ కొత్తపల్లి తరుపున రూ10,000 కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమం లో శ్రీ భక్తాంజనేయ స్వామి టీ టిఫిన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు కూరపాటి సాయికృష్ణ, అసోసియేషన్ సభ్యులు ఏ. ప్రభాకర్, డి.మొగిలి, సదానందం, రాజమల్లు,రమేష్, వెంకన్న, రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నృత్య పోటీలను విజయవంతం చేయండి

**మంచిర్యాల, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):** జిల్లా సమాచార పౌర సరఫరా సంబంధాల శాఖ సహాయ సహకారాలతో శ్రీ సాయి నాట్య కళానిలయం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవనంలో జనవరి 11న సంక్రాంతి సంబరాలు 2026లో భాగంగా నిర్వహించు రాష్ట్ర స్థాయి నృత్య పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) ఎం కృష్ణమూర్తి చేతుల మీదుగా పోటీల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అందరూ కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 9848124094,8688885222,8488885222 సెల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్లు అడ్డగూరి లక్ష్మణ్(లక్కీ), ఎల్పుల రమేష్ బాబు, అడ్లూరి గిరి, ఎం అశ్విని, కాపూడి వసుధ, బండారి రాజు లు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు అండగానిలిచిఆర్థిక సహాయాలు చేస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**కల్వకుర్తి. డిసెంబర్ 31 మనవార్త ప్రతినిధి** కడ్తాల్ మండలంలోని రావిచెడు గ్రామంలో కుమ్మరి విజయ.సాలార్ పూర్ గ్రామంలో నేనావత్ కిశాని రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత నాయక్ మృతుల కుటుంబాలకు అండగా నిలిచి అధైర్య పడవద్దని తమ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రెండు కుటుంబాలకుపరామర్శించిఒక్కోకుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కడ్తాల్ మండలంలో పేదలకు తమ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆయన అన్నారు.సాలార్ పూర్ గ్రామ సర్పంచ్ ప్రియా రమేష్ నాయక్ నేనావత్ కిషని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్.ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్. మాజీ ఎం.పీ.పీ. సువాలీ పంతు.ఎం.పి.టి.సి. యాదయ్య. గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్. వార్డు సభ్యులు మల్లేష్.పవన్ సువాలి.రాములు.సరిత. పాండు.నాయకులు బాలకృష్ణ.బాబా రమేష్.లింగం.దాస్య.పాండు.గోపాల్. బీమా.తార్య.రామచంద్రి. రవికుమార్.శేఖర్.తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల కార్పొరేషన్ లో ఎగిరేది కాషాయ జెండానే

**మంచిర్యాల, డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్ లో ఎగిరేది కాషాయం జెండానే అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని తెలిపారు. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆరోపించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ శాశ్వత డంపింగ్ యార్డ్ లేక వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుందని, వరద ముంపు ప్రాంతాల్లో ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ ను బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బొడ్డు రఘునందన్, వైద్య శ్రీధర్ లు పాల్గొన్నారు.



## అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి : సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

**-వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశంనిహాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 31 (మన వార్త)** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.నిఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.నిసెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.హౌవైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించు కోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. యూడీఐడీ కార్డుల జారీ, ఇతర అంశాలపై వివరించారు.నిజిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తాం..నిప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అప్లికేషన్లు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నివీడియో కాన్ఫరెన్స్ లో అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీపీఎం వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## కులం పేరుతో దూషణ: డీఎస్పీ సాక్షుల విచారణ

**-డిఎస్పి శ్రీ కత్తు రోజు నాగేంద్ర చారి..**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 31 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని తాళ్లల్లపల్లి గ్రామంలో కులహేతువులు దూషణపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదుపై విచారణ జరిపిన సిరిసిల్ల డిఎస్పి శ్రీ కత్తు రోజు నాగేంద్ర చారి.స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం,ఇల్లంతకుంట మండలంలోని తాళ్లల్లపల్లి గ్రామంలో మీసాల ఓదయ్య అనే వ్యక్తిని,అదే గ్రామానికి చెందిన ఇరుమళ్ళ నరసయ్య కులం పేరుతో దూషించాడని,ఓదయ్య పోలీస్ స్టేషన్‌కు గత నెల 20వ తారీకు నాడు ఇరుమళ్ళ నరసయ్యపై ఫిర్యాదు ఇచ్చారు.ఫిర్యాదు ఆధారంగా ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా కేసు విచారణలో భాగంగా,బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎస్పీ శ్రీ కత్తు రోజు నాగేంద్రచారి తాళ్లలపల్లి గ్రామంకు వచ్చి సాక్షులను విచారించారు.స్థానికులు,సంబంధిత అధికారులు విచారణలో పాల్గొన్నారు.



## విద్యోదయ స్కూల్ లో సైన్స్ ఫెర్..

**జమ్మికుంట, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పరణంలోని విద్యోదయ విద్యా సంస్థలో బుధవారం సైన్స్ ఫెయిర్ స్టూడెంట్స్ లీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాలుగా తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.నిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ రామకృష్ణ,మండల విద్యాధికారి హేమలత,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని సైన్స్ ప్రాజెక్టులను తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పురోగతి వంటి కార్యక్రమాలు చేయడం సంతోషకరం అని అన్నారు. వాటర్ ప్యూరిఫైయర్, సోలార్ కార్, వాటర్ సైకిల్, బ్లడ్ గ్రూప్ టెస్ట్, జేసిబి లాంటి మరెన్నో ప్రాజెక్టులు ప్రదర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యెబుషి జ్యోతి, యేబూషి కరస్పాండెంట్ కౌశిక్, అకాడమీ డైరెక్టర్ యెబుషి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సీ పీ ఆర్ పై అవగాహన..



**చిట్యాల,డిసెంబర్31( మన వార్త ప్రతినిధి):**చిట్యాల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సీ పి ఆర్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నిఈ కార్యక్రమంలో వైద్యులు ఆసుపత్రి సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే సీ ఆర్పి (కార్డియో పల్మనరీ రిససిటేషన్) విధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సివిల్ సర్జన్లు డాక్టర్ పొనగంటి మనోజ్ కుమార్, డాక్టర్ అఖిల సీ ఆర్పి చేయాల్సిన సరైన విధానం, సమయ ప్రాముఖ్యత, అవసరమైన జాగ్రత్తలు వంటి అంశాలను క్లుప్తంగా ప్రాక్టికల్‌గా వివరించారు. అకస్మాత్తుగా గుండె ఆగిన సందర్భాల్లో సీ పీ ఆర్ ఎంత కీలకమో, వెంటనే స్పందించడం వల్ల వ్యక్తి ప్రాణాలు ఎలా కాపాడవచ్చో సిబ్బందికి తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నర్సులు, పారామెడికల్ సిబ్బంది తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఆసుపత్రి సేవల నాణ్యతను మరింత మెరుగుపరుస్తాయని వైద్యులు పేర్కొన్నారు.

## క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ 7,400..



**జమ్మికుంట, డిసెంబర్ 31( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి బుధవారంని రూ 7,400 పలికింది.23 వాహనాలలో 203 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.నిమోడల్ ధర రూ 7,200, కనిష్ట ధర రూ. 6900 లకు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.క్రయ విక్రయాలను కార్యదర్శి రాజా పర్యవేక్షించారు.

## సమన్వయంతో మహిళా, శిశు సేవలు అందించాలి


- బరువు తక్కువ పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి...
- అర్హులందరికీ అంగన్వాడీ సేవలు అందించాలి...
- మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే...

**డిసెంబర్ 31 (మన వార్త)** మహిళ శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మహిళలకు, శిశువులకు మెరుగైన సేవలు అందించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాల సేవలపై సమీక్ష సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. మిషన్ వాత్సల్య, పోషణ్ అభియాన్, మహిళ సాధికారత, సఖి కేంద్రం, బాలసదనం, శక్తి సదన్ తదితర విభాగాల అధికారులతో మహిళలు శిశువులకు అందిస్తున్న సేవలను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యతోపాటు పోషకాహారం అందిస్తున్న అంగన్వాడీల్లో పిల్లల నమోదు హాజరు ఎక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. అంగన్వాడికి హాజరయ్యే పిల్లల బరువు ఎత్తు కొలుస్తూ వారిని వయసుకు తగిన బరువు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహ సందర్శనలు చేస్తూ తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించాలని అన్నారు. గర్భిణీలు బాలింతల ఆరోగ్యం, తీసుకోవలసిన ఆహారం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేలా ప్రోత్సహించాలని తెలిపారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల ఫిర్యాదు కమిటీలను తరచుగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బాల సదనం లో చదువుతున్న విద్యార్థుల వివరాలు, శిశు గృహ నుండి దత్తతకు వెళ్లిన శిశువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ని శుక్రవారం సభను పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ శాఖలకు చెందిన అధికారులు శుక్రవారం సభలకు తప్పనిసరిగా హాజరై మహిళా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యత, పోషకాహారం అవసరాన్ని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోషణ్ అభియాన్ సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ స్మైల్ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాల్లో భాగంగా పని నుండి విముక్తి కల్పించిన పిల్లల వివరాలను వారి ప్రస్తుత పరిస్థితిని గురించి ఐసిపిఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన మహిళలకు తగిన వైద్య న్యాయసహాయం అందించాలని, అవసరమైన వారికి ఆశ్రయం కల్పించాలని అన్నారు. జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, సీడీపీవోలు సుగుణ, శ్రీలత, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ కో-ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, మహిళ సాధికారాత కేంద్రం కో- ఆర్డినేటర్ కట్కూరి శ్రీలత, సఖి అడ్మిన్ లక్ష్మి, బాల సదన్ సూపరెండెంట్ సంతోషిని, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.




## ఆంధ్రప్రదేశ్‌లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది

**– డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా...**




అమరావతి : గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. 2025 సంవత్సరానికి సంబంధించి పోలీసుల పనితీరుపై రూపొందించిన ప్రత్యేక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ స్పష్టమైన పురోగతి సాధించిందని తెలిపారు.ప్రత్యేకంగా మహిళల భద్రత విషయంలో చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని డీజీపీ చెప్పారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో, వేధింపుల కేసులను వేగంగా పరిష్కరించడంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. అదే విధంగా మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి గంజాయి, డ్రగ్స్ వ్యాపారాన్ని కట్టడి చేయడంలో గణనీయమైన విజయాలు సాధించామని చెప్పారు. దొంగిలించిన మొబైల్ ఫోన్ల రికవరీలో ఆధునిక సాంకేతికతను వినియోగించి వేల సంఖ్యలో ఫోన్లను బాధితులకు తిరిగి అందించామని పేర్కొన్నారు.నిరాబోయే రోజుల్లో పోలీసింగ్ వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉండాలి, ఎలాంటి మార్పులు అవసరం, సాంకేతికతను ఎలా సమర్థంగా వినియోగించాలి అనే అంశాలపై రెండు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ అనంతరం ఈ వర్క్‌షాప్ జరుగుతుందని, పోలీసు విధుల్లో మార్పులు, ఆధునిక సాంకేతిక వినియోగంపై లోతైన చర్చలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు ప్రత్యక్షంగా కొత్త పోలీసింగ్ విధానాన్ని అనుభవించేలా ఈ కార్యక్రమం ఉండనుందని తెలిపారు.చట్టం ముందు అందరూ సమానమేనని డీజీపీ మరోసారి స్పష్టం చేశారు. ఎవరు చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా, ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగిస్తూ మావోయిస్టు కార్యకలాపాలను కూడా కట్టడి చేస్తున్నామని, ఇటీవల పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేయడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.


## చిరంజీవి సినిమాలో వెంకటేష్ పాత్రపై అనిల్ రావిపూడి లీక్

# క్లైమాక్స్‌లోనే అసలు మలుపు!




హైదరాబాద్ టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న దర్శకుడు అనిల్ రావిపూడి ప్రస్తుతం టాప్ ఫామ్‌లో కొనసాగుతున్నారు. గత సంక్రాంతికి వెంకటేష్ హీరోగా తెరకెక్కించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో ఇండస్ట్రీ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్న అనిల్, ఇప్పుడు అదే జోరుతో మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'మన శంకర్ వరప్రసాద్ గారు' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.నిఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు సినిమాపై భారీ బజ్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా 'మీసాల పిల్ల' పాట 100 మిలియన్ వ్యూస్‌ను దాటడంతో సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. తాజాగా విడుదలైన చిరంజీవి వెంకటేష్ మాస్ పాట కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ పాటకు రీల్స్ చేస్తూ అభిమానులు తెగ సందడి చేస్తున్నారు.నిఇక ఈ సినిమాలో వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పాట విడుదల సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో అనిల్ రావిపూడి మాట్లాడుతూ అనుకోకుండా ఓ ఆసక్తికర లీక్ ఇచ్చారు. సినిమా క్లైమాక్స్‌లో వెంకటేష్ పాత్ర ఎంట్రీ ఉంటుందని, దాదాపు 25 నిమిషాల పాటు ఆయన స్క్రీన్‌పై కనిపించి కథను మరో స్థాయికి తీసుకెళ్తారని అనిల్ వెల్లడించారు. అంతకుమించి వివరాలు చెబితే సినిమా థ్రిల్ పోతుందని చెప్పి అక్కడితో ఆపేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. అనిల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.నిఈ ఈవెంట్‌లో చిరంజీవి తనదైన స్టైల్‌లో వెంకటేష్‌తో కలిసి డ్యాన్స్ చేసి అభిమానులను ఉ ర్రూతలూగించారు. అనిల్ రావిపూడి ఎంటర్‌టైన్‌మెంట్ మార్క్‌కు చిరంజీవి మాస్ ఇమేజ్ తోడవడంతో ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందనే నమ్మకం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటిస్తుండగా, సంక్రాంతి బాక్సాఫీస్‌ను 'మన శంకర్ వరప్రసాద్ గారు' ఏ స్థాయిలో షేక్ చేస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# వచ్చే న్యూజిలాండ్ సిరీస్‌కు షమీ?



హైదరాబాద్ :గత కొన్ని నెలలుగా జట్టుకు దూరంగా ఉన్న అనుభవజ్ఞుడైన పేసర్ మహమ్మద్ షమీ విషయంలో సెలెక్టర్లు కీలక నిర్ణయం తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ఫిట్‌నెస్, వయస్సు, భవిష్యత్తుపై అనుమానాల నడుమ ఉన్న షమీ పేరు తాజాగా మళ్లీ జాతీయ జట్టు ఎంపిక చర్చల్లోకి వచ్చింది. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్‌ను లక్ష్యంగా చేసుకుని అనుభవం ఉన్న బౌలర్లను కొనసాగించాలనే ఆలోచనలో భాగంగా షమీ రీఎంట్రీపై గంభీరంగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.నిబీసీసీఐ వర్గాల ప్రకారం, షమీ పూర్తిగా రేసు నుంచి తప్పుకోలేదని స్పష్టత వచ్చింది. ఫిట్‌నెస్ ఒక్కటే ప్రస్తుతం ఆందోళనకర అంశమని, కానీ వికెట్లు తీసే సామర్థ్యం, మ్యాచ్‌లను మలుపు తిప్పే అనుభవం అతడికి ఇప్పటికీ ఉన్నాయని సెలెక్టర్లు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. దేశవాళీ క్రికెట్‌లో అతడు చూపిస్తున్న ప్రదర్శన కూడా షమీకి అనుకూలంగా మారింది.సర్జరీ, దీర్ఘకాలిక రిహ్యాబిలిటేషన్ అనంతరం మళ్లీ రంజీ ట్రోఫీలో బరిలోకి దిగిన షమీ కేవలం 4 మ్యాచ్‌ల్లోనే 20 వికెట్లు పడగొట్టి తన ఫామ్‌ను చాటాడు. అలాగే విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీల్లో కలిపి 17 వికెట్లు తీసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఈ ప్రదర్శనతో షమీ ఫిట్‌నెస్‌తో పాటు రిథమ్‌లో కూడా ఉన్నాడనే అభిప్రాయం బలపడింది. 2025 మార్చిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో చివరిసారిగా భారత్ తరఫున ఆడిన షమీ ఆ టోర్నీలో 9 వికెట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత గాయాల కారణంగా దూరమైనప్పటికీ, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో రాణిస్తున్నాడు. ఈ నేపథ్యంతో రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌కు షమీని ఎంపిక చేస్తే ఆశ్చర్యం లేదని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## యష్ 'టాక్సిక్' నుంచి నయనతార ఫస్ట్ లుక్ విడుదల



బెంగళూరు :కేజీఎఫ్ సిరీస్ వంటి మెగా బ్లాక్‌బస్టర్ల తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'టాక్సిక్ ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్‌స్'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. జాతీయ అవార్డు విజేత గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇప్పటికే కియారా పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన చిత్రబృందం, తాజాగా నయనతార ఫస్ట్ లుక్‌ను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సుకతను మరింత పెంచింది. ఈ సినిమాలో నయనతార 'గంగా' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, విడుదలైన పోస్టర్‌లో ఆమె లుక్ చాలా ఇంటెన్సివ్‌గా, గంభీరంగా కనిపిస్తోంది. యష్ సరసన నయనతార నటించడం ఇదే తొలిసారి కావడంతో ఈ కాంబినేషన్‌పై భారీ హైప్ నెలకొంది. ముఖ్యంగా బలమైన పాత్రల ఎంపికలో పేరుగాంచిన నయనతార ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది.నికేజీఎఫ్ 2 తర్వాత యష్ నటిస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. నిర్మాతలు ఈ చిత్రాన్ని 2026 మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఉగాది, గుడి పడ్వా, ఈద్ పండుగల సెలవులను దృష్టిలో ఉంచుకుని ఈ విడుదల తేదీని ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సినిమాను కన్నడతో పాటు ఇంగ్లీష్ భాషలో ఏకకాలంలో చిత్రీకరిస్తుండగా, తరువాత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేసి విడుదల చేయనున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వెంకట్ కె నారాయణ, యష్ కలిసి నిర్మిస్తున్నారు. నయనతార ఫస్ట్ లుక్ విడుదలతో 'టాక్సిక్'పై అంచనాలు మరింత పెరిగాయని చెప్పడంలో సందేహం లేదు.

# రూ.100 కోట్లు కొల్లగొట్టిన

## ఆటో డ్రైవర్ కథ..




హిందీలోకి గుజరాతీ సంచలన చిత్రం 'లాలో'నిని హైదరాబాద్ :సినీ రంగంలో అప్పుడప్పుడు అతి చిన్న చిత్రాలు కూడా అద్భుతమైన విజయాలు సాధిస్తుంటాయి. భారీ తారాగణం, కోట్ల రూపాయల బడ్జెట్ లేకపోయినా బలమైన కథ, హృదయాన్ని తాకే కథనం ఉంటే ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారో నిరూపించిన చిత్రం 'లాలో కృష్ణ సదా సహాయతే'. కేవలం రూ.50 లక్షల వ్యయంతో తెరకెక్కిన ఈ గుజరాతీ చిత్రం విడుదలైనప్పటి నుంచి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. గుజరాత్ రాష్ట్రంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ విపరీతమైన ఆదరణ పొందిన ఈ సినిమా మొత్తం రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సినీ చరిత్రలో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ అద్భుతమైన విజయంతో దేశవ్యాప్తంగా ఈ చిత్రంపై ఆసక్తి పెరిగింది. గుజరాత్‌లో సాధించిన ఘన విజయాన్ని చూసి హిందీ చిత్ర పరిశ్రమ కూడా ఆశ్చర్యపోయింది. దీంతో 'లాలో' చిత్రాన్ని హిందీలోకి డబ్ చేసి దేశవ్యాప్తంగా విడుదల చేయడానికి చిత్రబృందం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే హిందీ ట్రైలర్‌ను విడుదల చేయగా, జనవరి 09న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది.నిఈ చిత్రానికి అంకిట్ సఖియా దర్శకత్వం వహించగా, జాతీయ అవార్డు గ్రహీత మానసి పరేఖ్ నిర్మాతగా వ్యవహరించారు. కథానాయకుడిగా కారన్ జోషి నటించగా, కథానాయికగా రీవా రాచ్ ఆకట్టుకున్నారు. శ్రుహద్ గోస్వామి కీలక పాత్రలో కనిపించారు.నికథ విషయానికి వస్తే, ఇందులో హీరో ఒక సాధారణ ఆటో డ్రైవర్. ఆర్థిక ఇబ్బందులు, గత జ్ఞాపకాల భారంతో జీవితాన్ని గడుపుతున్న అతడు ఒక రోజు అనుకోకుండా ఓ ఫామ్ హౌస్‌లో చిక్కుకుపోతాడు. బయటకు వచ్చే ప్రయత్నాలు విఫలమవుతుండగా, మానవ రూపంలో శ్రీకృష్ణుడు అతడికి దర్శనమిస్తాడు. అక్కడి నుంచే ఇద్దరి మధ్య స్నేహం మొదలవుతుంది. శ్రీకృష్ణుడి మాటలు, లీలల ద్వారా ఆ ఆటో డ్రైవర్ తన గత బాధలను అధిగమిస్తూ, కొత్త ధైర్యంతో జీవితాన్ని కొత్త దిశగా మలుచుకుంటాడు. భక్తి, మానవ సంబంధాలు, దైవ శక్తి ప్రభావాన్ని హృదయానికి హత్తుకునేలా చూపించిన ఈ చిత్రం ఇప్పుడు హిందీ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. గుజరాతీ చిత్రంగా సంచలనం సృష్టించిన 'లాలో' హిందీ వెర్షన్ కూడా అదే స్థాయి విజయాన్ని అందుకుంటుందేమోనని సినీ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# ఫ్రెండ్స్‌లా కూడా మాట్లాడుకోవద్దా?

### – సూర్యపై చేసిన వ్యాఖ్యలపై నటి ఖుషీ స్పష్టత...




హైదరాబాద్ : టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్‌పై బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ చేసిన వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. సూర్య తనకు తరచూ సందేశాలు పంపేవాడంటూ ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారాయి. దీనిపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఖుషీ తాజాగా స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చుకుంది. ఓ మీడియా కార్యక్రమంలో మీరు ఏదైనా క్రికెటర్‌తో డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అనే ప్రశ్నకు స్పందించిన ఖుషీ, తాను ఏ క్రికెటర్‌తోనూ డేటింగ్ చేయాలనుకోవడం లేదని తెలిపింది. అయితే గతంలో సూర్య కుమార్ యాదవ్ తనకు తరచూ సందేశాలు పంపేవాడని చెప్పింది. ప్రస్తుతం తమ మధ్య ఎలాంటి సంబంధం లేదని, తనను ఎవరికైనా లింక్ చేసి మాట్లాడటం తనకు ఇష్టం లేదని ఆమె వ్యాఖ్యానించింది. ఈ మాటలు బయటకు రావడంతో ఇవి కేవలం పబ్లిసిటీ కోసం చేసిన వ్యాఖ్యలేనంటూ పలువురు విమర్శలు గుప్పించారు.నిఈ నేపథ్యంలో ఖుషీ మరోసారి స్పందిస్తూ, తమ మధ్య ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేదని స్పష్టంచేసింది. "మేం స్నేహితులం మాత్రమే. స్నేహితుల్లా మాట్లాడుకోవడం కూడా తప్పేనా? ఒకసారి అతడు ఓ మ్యాచ్ ఓడిపోయినప్పుడు నాకు బాధ వేసింది. అప్పుడు మాత్రమే మేము సందేశాలు చేసుకున్నాం. అంతకు మించి ఏమీ లేదు. అతడు నాకు మంచి స్నేహితుడే" అని ఖుషీ చెప్పింది. ఇదిలా ఉండగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్న సూర్య ప్రస్తుతం ఫామ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. అతడు త్వరగా తన పాత రిథమ్‌ను అందుకొని జట్టును విజయపథంలో నడిపించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఖుషీ ముఖర్జీ తెలుగులో కొన్ని చిత్రాల్లో నటించడంతో పాటు పలు రియాల్టీ షోల్లో పాల్గొంది. తన బోల్డ్ లుక్స్, వివాదాస్పద వ్యాఖ్యలతో ఆమె తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com